24 JUN 2020

SAKSHI

### మోపిదేవి ఎన్నికపై హర్షం

యానాం: రాజ్యసభకు మంత్రి మోపిదేవి వెంకటరమణారావు ఎన్నిక కావడంపై యానాం రైతు సంఘం మాజీ అధ్యక్షుడు, అగ్నికుల క్షత్రియ నాయకుడు మల్లాడి సత్తిబాబు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మోపిదేవిని ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## 60 కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

### ఆర్థికసాయం అందించిన ఇన్‌చార్జి ఎస్పీ రాధాకృష్ణ

యానాం: కరోనా పాజిటివ్ కేసు నమోదైన కనకాలపేట కంటైన్‌మెంట్‌జోన్‌లోని నివాసితులకు యానాం ఇన్‌చార్జి ఎస్పీ చోడిశెట్టి రాధాకృష్ణ రూ.40 వేల ఆర్థిక సాయంతో నిత్యావసరాలను మంగళవారం పంపిణీ చేశారు. కంటైన్‌మెంట్ జోన్ కావడంతో అన్ని చోట్ల బారికేడ్లు పెట్టడంతో ఆ ప్రాంత ప్రజలు బయటకు రాలేని పరిస్థితిని గమనించిన ఎస్పీ తన సొంత ఖర్చులతో తొమ్మిది రకాల కిరాణా సామగ్రిని 60 కుటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో సీఐ గూటం శివగణేష్, రిటైర్డ్ ఎస్సై కోన నాయుడు, నిమ్మకాయల శ్రీనివాసరావు ఉన్నారు.



కనకాలపేట కంటైన్‌మెంట్‌జోన్‌లో నిత్యావసరాలు అందజేస్తున్న ఇన్‌చార్జి ఎస్పీ రాధాకృష్ణ

**కూరగాయల పంపిణీ...**

కంటైన్‌మెంట్ జోన్‌లోని ప్రజలకు స్థానిక నాయకుడు నిమ్మకాయల శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో అరవై కుటుంబాలకు కూరగాయలు పంపిణీ చేశారు.

### నిర్మానుష్యంగా యానాం రాజీవ్ రివర్ బీచ్

యానాం: కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో యానాంలో మంగళవారం నుంచి సమయవేళలు మార్పులు చేశారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటలవరకు ప్రజలను అనుమతించారు. అదేవిధంగా షాపులను సైతం మూసివేశారు. గౌతమీగోదావరి రివర్ బీచ్ వద్దకు ప్రజలెవరూ వెళ్లకుండా 15 రోజుల పాటు నిషేధం విధించడంతో ఆ ప్రాంతమంతా నిర్మానుష్యంగా మారింది.

## వలసకార్మికులను నమోదు చేయాలి

యానాం: లాక్‌డౌన్ నేపథ్యంలో కొత్తగా వస్తున్న వలసకార్మికుల వివరాలను వెల్‌కమ్ బ్యాక్ పీవై డాట్ జీఓవీ డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని పుదుచ్చేరి కలెక్టర్ అరుణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరందరికీ ప్రభుత్వమే ఆహారం, వసతి, మెడికల్ సదుపాయాలను కల్పించి వారిని వారి సొంతూర్లకు పంపిస్తుందని అన్నారు.

ENADU

24 JUN 2020

యానాం: కరోనా వైరస్‌ను సమర్థంగా ఎదుర్కొని అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న పోలీసులు, అధికారులను పుదుచ్చేరి సీఎం వి.నారాయణసామి ఆదేశాలకు డీజీపీ సుబ్రహ్మణ్య శ్రీవాస్తవ ప్రత్యేక పతకాలు ఇచ్చి సత్కరించారు. డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో యానాం ఎస్పీ ఆర్.భక్తవత్సలన్‌ను శ్రీవాస్తవ సత్కరించారు. కరోనా విస్తృతిని అరికట్టడానికి ప్రాంతాలవారీగా కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు యానాం పరిపాలనాధికారి శివరాజ్‌మీనా తెలిపారు.

యానాం: పుదుచ్చేరి వ్యాప్తంగా దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాల స్థితిగతులు పరీక్షించేందుకు బుధవారం నుంచి నిర్వహించాల్సిన ఇంటింటి సర్వేను వాయిదా వేసినట్లు ప్రత్యేక కార్యదర్శి ఈ వల్లవన్ తెలిపారు.

### ప్రజల రక్షణే ప్రధాన కర్తవ్యం

యానాం, న్యూస్‌టుడే: కొవిడ్ -19 మహమ్మారి నుంచి ప్రజలకు రక్షణ కల్పించడమే రాజ్‌నివాస్ లక్ష్యమని లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ పేర్కొన్నారు. కరోనా వైరస్ నియంత్రణకు చేస్తున్న కార్యక్రమాలపై రాజ్‌నివాస్ గత కొద్దిరోజులుగా చేస్తున్న సమీక్షపై విమర్శలు రావడంతో బేడీ స్పందించారు. చేస్తున్న కార్యక్రమాల్ని నిశితంగా పరిశీలించి ముందుగానే పరిష్కారాలు కనుగొనేందుకే రాజ్‌నివాస్ జోక్యం చేసుకుంటున్నదని, తమది ప్రేక్షకపాత్ర కాదన్నారు.

ANDHRA JYOTHI

24 JUN 2020

## ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి

### ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు

యానాం, జూన్ 23: కరోనా నియంత్రణలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. మంగళవారం పుదుచ్చేరిలో ఆయన మీడియాతో మాట్లాడారు. లాక్‌డౌన్ సడలింపు నేపథ్యంలో కేసుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. పుదుచ్చేరి రాష్ట్ర వ్యాప్తంగా 228 పాజిటివ్ కేసులు ఉన్నాయన్నారు. మంగళవారం 19మందికి పాజిటివ్ వచ్చిందని చెప్పారు. కరోనా నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. పుదుచ్చేరి ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్‌కు పాజిటివ్ వచ్చినట్టు మల్లాడి చెప్పారు.

24 JUN 2020

# కంటైన్మెంట్ జోన్‌లో కూరగాయల కిట్లు పంపిణీ

యానాం (ఇండస్‌న్యూస్): స్థానిక కనకాలపేట కంటైన్మెంట్ జోన్‌లో స్థానిక యువ నాయకులు నిమ్మకాయల శ్రీనివాసరావు సహకారంతో మంగళవారం ఉదయం కూరగాయల కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని యానాం ఇన్‌చార్జి ఎస్పీ చోడిశెట్టి రాధాకృష్ణ ప్రారంభించారు. సుమారు 75 కుటుంబాలకు వివిధ రకాల కూరగాయల కిట్లను అంద జేశారు. భీమ్‌నగర్ ఉద్యోగుల సహాయం: పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి క ృష్ణారావు పిలుపుమేరకు భీమ్‌నగర్ ఉద్యోగులు అందించిన సహాయ సహకారాలతో సోమవారం సుమారు వెయ్యి మందికి నిత్యావసర వస్తువులు, కాయగూరల కిట్లను గ్రామాల పెద్దలు పంపిణీ చేశారు. స్థానిక భీమ్ నగర్,



యూకేవీ నగర్, కోన గార్డెన్ , పెద్ద రెడ్డి కాలనీ వాసులకు కిట్లు పంపిణీ చేశారు.

## అధైర్య పడవద్దు..
# అప్రమత్తంగా ఉండండి



యానాం (ఇండస్ న్యూస్): కనకాలపేటలో కరోనా పాజిట ివ్ కేసు నమోద యిందని అధైర్య పడాల్సిన అవసరం లేదని, అందరూ అప్రమత్తంగా ఉంటే చాలని పరిపాల నాధికారి శివరాజ్ మీనా అన్నారు. ఆయన సోమవారం తమ ఛాంబ ర్‌లో స్థానిక మీడియాతో మాట్లాడారు. కనకాలపేట గ్రామంలో బయటపడిన కరోనా పాజిటివ్ కేసు ముమ్మిడివరానికి చెందిన దన్నారు. వైరస్‌కి గురైన బాధిత బాలుడిని ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తామన్నారు. అదృష్టం కొద్దీ వారి కుటుంబ సభ్యులు ఎవరికీ కరోనా వైరస్ సోకలేదన్నారు. కంటైన్మెంట్ జోన్లో ఉన్న ప్రజలకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ కరోనా నియంత్రణకు సహకరించాలని కోరారు.

## రోమన్ క్యాథలిక్
# చర్చి ఫాదర్‌గా మరియదాస్



యానాం (ఇండస్‌న్యూస్): స్థానిక రోమన్ క్యాథలిక్ చర్చి ఫాదర్‌గా మరియదాసు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఫాదర్‌గా వ్యవహరించిన కలిక్కట్ యలమంచిలి బదిలీపై వెళ్లారు. చర్చి సభ్యులు తదితరులు మరియదాసును కలిసి అభినందనలు తెలిపారు.

PRAJA SAKTHI
24 JUN 2020

యానాం : కనకాలపేట కంటైన్‌మెంట్ జోన్‌లో ప్రజలకు కూరగాయల కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఇటీవల 12 ఏళ్ల బాలునికి కరోనా పాజిటివ్ రావడంతో ఆ ప్రాంతాన్ని అధికారులు కంటైన్‌మెంట్ జోన్‌గా ప్రకటించారు. దీంతో ఆ ప్రాంత కాంట్రాక్టర్ నిమ్మకాయల శ్రీనివాసరావు కూరగాయల కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చోడిశెట్టి రాధాకష్ణ, సిఐ శివగణేష్ పాల్గొన్నారు.

24 JUN 2020 VELUGU

### లాక్‌డౌన్ పటిష్టంగా అమలు కోసం

# ఉన్నతాధికారులకు పర్యవేక్షణ బాధ్యతలు

**-మంత్రి మల్లాడి**

యానాం, జూన్23(వెలుగు విలేకరి): పుదుచ్చేరి రాష్ట్రంలో కరోనా వైరస్ నివారణ కొరకు ప్రభుత్వం విధించిన లాక్‌డౌన్‌లో చెక్ పోస్ట్‌లు, ఆస్పత్రులు తదితర ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై ఐఎఎస్, ఐపిఎస్ వంటి ఉన్నత అధికారుల పర్యవేక్షణ ఉంటుందని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. మంగళవారం పుదుచ్చేరిలోని మంత్రి కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు విజృంభిస్తున్న కరోనా వైరస్



నివారణ కొరకు ఉన్నత అధికారులు ఆయా ప్రాంతాలను సందర్శించి నివారణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సూచనలు ఇస్తారని తెలిపారు. ముఖ్యమంత్రిను తాను ఇచ్చిన సలహా మేరకు ఉన్నతాధికారులను పర్యవేక్షణ కొరకు నియమించినట్లు తెలిపారు. రాష్ట్రంలో రోజు రోజుకి పదుల సంఖ్యలో పాజిటివ్ కేసులు పెరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రమంతటా వ్యాపార సమయ వేళలు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు మార్పు చేసినట్లు తెలిపారు .ఇప్పటివరకు రాష్ట్రం మొత్తం మీద 402 కేసులు నమోదయ్యాయని, 165 మంది వైరస్ నుండి కోలుకొని ఆయా ఆసుపత్రుల నుండి సంపూర్ణఆరోగ్యంతో వారి ఇళ్లకు వెళ్లారని ఆయన తెలిపారు. 228 మంది యాక్టివ్‌లో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 13,037 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు చేసినట్లు ఆయన తెలిపారు. యానాంలో నమోదైన బాలుని కేసు యానాంకు సంబంధించినది కాదని ఆంధ్ర ప్రాంతానికి సంబంధించినదని అన్నారు మధ్యాహ్నం రెండు గంటల అనంతరం ప్రజలు రోడ్లపైకి రాకుండా సహకరించాలని అన్నారు. వైరస్ నివారణ కొరకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.

## కంటైన్మెంట్‌జోన్‌లో కూరగాయలు పంపిణీ



యానాం, జూన్23 (వెలుగు విలేకరి): యానాం నియోజకవర్గంలోని కనకాలపేటలో ఇటీవల 12 ఏళ్ల బాలునికి కరోనా పాజిటివ్ రావడంతో ఆ ప్రాంతాన్ని అధికారులు కంటెంట్మెంట్ జోన్‌గా ప్రకటించడంతో ఆ ప్రాంతం వాసులకు ఆ గ్రామ కాంట్రాక్టర్ నిమ్మకాయల శ్రీనివాస రావు మంగళవారం కూరగాయల కిట్లను పంపిణీ చేసి తన మాతృత్వాన్ని చాటుకున్నారు .ఈ కార్యక్రమంలో ఎస్పీ చోడిశెట్టి రాధాకృష్ణ, సిఐ శివ గణేష్, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎస్పీ సహకారంతో నిత్యావసరాలు పంపిణీ

యానాం, జూన్23(వెలుగ విలేకరి): యానాం ఇన్చార్జి ఎస్పీ చోడిశెట్టి రాధాకృష్ణ 40 వేల ఆర్థిక సహాయంతో నియోజకవర్గంలోని కనకాలపేట కంటైన్మెంట్‌జోన్‌లో ఇబ్బందులకు గురవుతున్న ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేసి ఆయన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కరోనా వైరస్ నివారణ కొరకు ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తూ కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేసి ఆదుకున్న ఎస్పీరాధాకృష్ణను గ్రామస్తులు పలువురు ప్రశంసించారు.

## పరిపాలన అధికారిని కలిసిన మరియ దాసు

యానాం, జూన్23(వెలుగు విలేకరి): పురాతన కేథలిక్ చర్చ్ ఫాదర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన ఫాదర్ మరియదాసు ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనాను మంగళవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కరోనా వైరస్ వలన నియోజవర్గంలో లాక్‌డౌన్ నిబంధనలు పాటిస్తూ చర్చిలో ప్రార్థనలు జరపాలని పలు అంశాలు పరిపాలనాధికారి ఫాదర్‌కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ లూకాస్ కల్లాకట్ తదితరులు పాల్గొన్నారు.